# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# నైపుణ్యాల అభివృద్ధి శిక్షణ శాఖ

**18-03-2023 తేదీన ఆంధ్రప్రదేశ్ శాసన సభలో "ప్రపంచ పెట్టుబడిదార్ల సదస్సు - పెట్టుబడులు - యువతకు నైపుణ్యాభివృద్ధి - ఉపాధిపై స్వల్ప వ్యవధి చర్చ"**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కార్యకలాపాల అమలుకోసం నోడల్ ఏజెన్సీగా 2014 అక్టోబరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి)ను ఏర్పాటు చేయడమయింది. గత ప్రభుత్వకాలంలో ప్రణాళిక సరిగా లేకపోవడం మరియు శాఖలు, స్టేక్‌హోల్డర్ల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల నైపుణ్యాభివృద్ధి రంగం అవకాశాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గణనీయంగా ఖర్చు చేసినప్పటికీ ఫలితాలు అప్రధానంగా, అస్తవ్యస్తంగా ఉన్నాయి.

ఈ ప్రభుత్వ కాలంలో రాష్ట్రాభివృద్ధికి ప్రధాన స్థంబాలలో నైపుణ్యాభివృద్ధి ఒకటిగా గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రాధాన్యతను ఇచ్చారు. ఈ పరివర్తనలో నైపుణ్యాభివృద్ధి ఎకో సిస్టం గణనీయ సంస్కరణలను చవి చూసింది. స్టేక్ హోల్డర్లతో కలుపుకొని మరియు అకాడమీయ ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నాయి. నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ (ఎస్‌డి & టి) శాఖ, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, ఐటిఐలు, పాలిటెక్నిక్‌లు పని తీరును పర్యవేక్షిస్తున్నది. ఆ విధంగా ఈ సంస్థల నుండి సమ్మిళిత కృషిని చేయడమవుతున్నది. రాష్ట్రంలో స్కిల్ ఎకో సిస్టంకు నోడల్ ఏజెన్సీగా పనిచేస్తున్నాయి. ఇందులో భాగంగా ప్రభుత్వ సంస్థలు అంటే, ఐటిఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, యువత శిక్షణా కేంద్రాలు (వైటిసిలు), సాంకేతిక శిక్షణాభివృద్ధి కేంద్రాలు మున్నగు వాటిని నవీకరించడమైనది. స్మార్ట్ టి.విలు, కంప్యూటర్లు, సి.సి. టివిలు, వై-ఫై సదుపాయాలు, డిజిటల్ & ఆఫ్ లైన్ అభ్యసనకు వీలుగా సదుపాయాలతో జతచేయడమైనది.

## ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి :

పారిశ్రామిక అవసరాల ప్రకారం నైపుణ్యంగల సిబ్బందిని రూపొందించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కిల్ కాస్కేడ్ ఎకోసిస్టంను ఏర్పాటు చేసింది. ఈ నైపుణ్య కాస్కేడ్‌లో నైపుణ్యాల విశ్వవిద్యాలయం, నైపుణ్య కళాశాలలు, నైపుణ్య హబ్‌లు, స్కిల్ స్పోక్స్, నైపుణ్య అంతర్జాతీయ కార్యక్రమం చేరివున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎపిఎస్ఎస్‌డిసి ద్వారా విజయవంతంగా 192 స్కిల్‌హబ్‌లు, 21 స్కిల్ కళాశాలలు, 46 స్కిల్ స్పోక్స్‌లు, స్కిల్ అంతర్జాతీయ కార్యక్రమాలను ప్రారంభించింది. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, జూనియర్ కళాశాలలు, ఐటిడిఏల క్రింద యువత శిక్షణా కేంద్రాలు, డిఆర్‌డిఏలు మొదలగువాటి క్రింద సాంకేతిక శిక్షణాభివృద్ధి కేంద్రాలు (టిటిడిసిలు) వంటి రాష్ట్ర ప్రభుత్వ సంస్థలను మరియు మేరిటైమ్ మరియు షిప్ బిల్డింగ్ (సిఐఎంఎస్), సూక్ష్మ చిన్న మధ్యతరహా సంస్థలు (ఎంఎస్ఎంఇ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం మరియు ట్రావెల్ మేనేజ్‌మెంట్ (ఐఐటిటిఎం) మున్నగు ప్రముఖ కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఈ స్కిల్ హబ్‌లు మరియు స్కిల్ కళాశాలల ఏర్పాటు కోసం ఉపయోగించడమయింది.

నైపుణ్యాభివృద్ధి అంశాలలో, ఐటి / ఐటిఇఎస్, ఆరోగ్య సంరక్షణ, ఆటో మోటివ్, ఎలక్ట్రానిక్స్, విద్యుత్, నిర్మాణం, పెట్టుబడి సరకులు, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ప్లంబింగ్, రిటైల్, పునరుత్పాదక ఇంధనం మొదలైనటువంటి వివిధ రంగాలలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలతో ఒక ప్రభావవంతమైన విధానం చేరివుంది. ప్రస్తుతం, 7,396 మంది అభ్యర్థులు శిక్షణలో ఉన్నారు. 2,386 మందికి శిక్షణ పూర్తయింది. 1685 మందికి (మదింపు చేసి) ధృవ పత్రాలను అందజేయడమయింది. 1647 మందికి ఉపాధి కల్పించడమయింది. స్కిల్ కాస్కేడ్ ఎకోసిస్టమ్‌ను రూపొందించి, ఏర్పాటుచేస్తూ, సెక్టర్ స్కిల్ కౌన్సిళ్లు, అకాడమీయా మరియు పరిశ్రమలు వంటి వివిధ భాగస్వాములతో విస్తృతంగా చర్చలు జరపడమయింది. తీసుకునే ప్రతి నిర్ణయంలో వారికి భాగస్వామ్యాన్ని కల్పించడమయింది.

# ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు, 2023

2023 ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సులో భాగంగా, ఏపిఎస్ఎస్‌డిసి 29 పరిశ్రమలు మరియు 22 సెక్టర్ స్కిల్ కౌన్సిళ్లతో కలుపుకొని (51 సంస్థలతో) అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకోవడం జరిగింది. ఇవి స్కిల్ కాస్కేడ్ ఎకోసిస్టమ్‌లో అంతర్గత భాగంగా ఉంటాయి. ఈ సంస్థలు, జాతీయ నైపుణ్యార్హతా వ్యవస్థ (ఎన్ఎస్‌క్యూఎఫ్), పాఠ్యాంశం మరియు కంటెంట్ అభివృద్ధి, ట్రైనర్లకు శిక్షణ, రిజిస్ట్రేషను మరియు శిక్షణ కేంద్రాల గుర్తింపు, ప్రతి శిక్షణ కేంద్రానికి పారిశ్రామిక అనుసంధానం, ఆన్-ద-జాబ్ ట్రైనింగ్, అభ్యర్థులకు ఉపాధికల్పిచడం వంటి అంశాలలో రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం అందిస్తాయి.

ఈ అవగాహనా ఒప్పందాలను సమర్ధవంతగా అమలుచేయడం కోసం, నిపుణులైన సిబ్బందికి సంబంధించి పారిశ్రామిక డిమాండు లేదా అవసరం ఉన్నప్పుడు కోర్సులను అభివృద్ధి చేసి, పరిచయం చేయడానికి ఒక ప్రత్యేక రంగంలోని సెక్టార్ స్కిల్ కౌన్సిళ్లు మరియు పరిశ్రమలతో సన్నిహిత సంబంధం కలిగి ఉండేందుకు ఏపిఎస్ఎస్‌డిసి సెక్టార్ అధికారులను నియమించడం జరిగింది. అదే విధంగా 192 స్కిల్ హబ్‌లన్నింటి కోసం స్కిల్‌హబ్ కో-ఆర్డినేటర్లను కలిగి ఉంటూ క్షేత్ర స్థాయిలో నైపుణ్య పెంపు కార్యక్రమాలను పటిష్టపరచడమయింది. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారులకు అదనంగా, ఏపిఐఐసి పారిశ్రామిక క్లస్టర్లు, ఎలక్ట్రానిక్ మాన్యూఫ్యాక్చరింగ్ క్లస్టర్లు, జౌళి పార్కులు, ఫార్మా క్లస్టర్లు మొదలైనవాటిలోని పరిశ్రమలతో సన్నిహిత సంబంధం కలిగి ఉండేందుకు వివిధ క్లస్టర్లలో క్లస్టర్ నైపుణ్యాభివృద్ధి అధికారులను నియమించడం జరిగింది. ఈ అధికారులు, స్కిల్ కాస్కేడ్ ఎకోసిస్టమ్ క్రింద అన్ని నైపుణ్య సంస్థలకు సంబంధించి సహకారాన్ని అందించడానికి మరియు పటిష్టమైన పారిశ్రామిక అనుసంధానతను కల్పించడానికి పరిశ్రమలు, పారిశ్రామిక సంఘాలు మున్నగువాటితో నిరంతరం, పరస్పర సంప్రదింపులను జరుపుతారు.

బుగ్గన రాజేంద్రనాథ్
నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి